# విధి కుక్కల స్వైరవిహారం



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 9)**

పెద్దేముల్ మండల కేంద్రంలోని నాగులపల్లి గ్రామంలో విధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.నాగులపల్లి గ్రామానికి చెందిన కుర్వ కిష్టప్ప వయసు(58)ను కుక్కలు కిరాతకంగా గాయపర్చాయి.వెంటనే కిష్టప్ప ను చికిత్స కొరకు తాండూరు దవాఖాన కు తరలించగా వైద్య పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం కోసం డాక్టర్ లు కిష్టప్ప ను హైదరాబాద్ కు రేఫర్ చేసారు.గతంలో ఎనిమిది కుక్కలు గుంపు గా ఏర్పడి గ్రామానికీ చెందిన పలు రైతుల మేకలను చంపి తిన్నాయని ఆరోపించారు.గ్రామంలో వీటి సంఖ్య సుమారు 70 నుండి 80కుక్కలు ఉండవచ్చనీ గ్రామస్తులు అన్నారు. వీటి సంఖ్యరోజూ రోజుకూ పెరిగే అవకాశం ఉందని ఇప్పటికయినా అధికారులు,గ్రామ పంచాయతీ స్పెషల్ ఆపిసర్,కార్యదర్శి తక్షణమే స్పంధించి కుక్కలను బేడధను అరికట్టాలని గ్రామ ప్రజలు కొరారు.లేధంటే ప్రజల ప్రాణాలకు హాని తప్పదని అన్నారు.

# ఉట్నూర్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన కొట్టే ప్రవీణ్ కి శాలువాతో సన్మానం



**ఖానాపూర్ నియోజక వర్గం జనసముద్రం న్యూస్ జూలై 09**

ఉట్నూర్ ఎస్ ఐ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొట్టే ప్రవీణ్ కు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కొట్టే ప్రవీణ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ఉట్నూర్ మండల ప్రజలకు పోలీసు శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండి మంచి సేవలు అందిస్తామని తెలిపారు.
మీ తరుపున కూడా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం సాయి కుమార్ సూర్యకాంత్ యాదవ్ కిరణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి



**జనసముద్రం న్యూస్ జైపూర్ జులై 9:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంగళవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు నరిగే నరేష్, భీమిని రాజేష్, లలిత, రమేష్, రాములు, పోశం పాల్గొన్నారు

# ఘనంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

- మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో
- చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికిపూలమాలవేసిఘననివాళులుఅర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ
వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లోదేవుడిగా నిలిచిపోయారన్నారు.
కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ సీనియర్ నాయకులు గుర్రం రమేష్, కదారి శంకర్, నాయకులు తోడేటి డేవిడ్, మావురపు రాములు,



గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు పెరుకా శ్రీనివాస్, ఎమండ్ల రాజమల్లు, హన్మంతు రెడ్డి, పాలూరి ప్రసాద్, జహంగీర్, కోలపూరి శ్రీకాంత్, పెద్ది శ్రీనివాస్, చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సొమిడి శ్రీనివాస్, దొంత శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.09) జనసముద్రం న్యూస్**

ఘట్ కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో
మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ తరుపున ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన స్వర్గీయవైయస్రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ లోని ఘట్కేసర్,అవుషాపూర్ మరియు అంకుశాపూర్ లో ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిఘనంగానివాళులర్పించినమేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చెందర్ రెడ్డి, కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్,మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొక్క





ప్రభాకర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణముదిరాజ్,జిల్లాయూత్ కాంగ్రెస్ పార్టీమాజీ కార్యదర్శి కవాడి మాధవ రెడ్డి,ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ వార్డు సభ్యులు వివి.వెంకట్ నారాయణ ముదిరాజ్,మేడబోయిన జంగయ్య ముదిరాజ్,కంచర్ల వెంకట్ రెడ్డి, సురేష్ నాయక్,మైనారిటీ అధ్యక్షులు ఫరూక్ భాయ్,మైనారిటీ నాయకులు ఖయ్యూం,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,సేవాదళ్ అధ్యక్షులు రాజ రత్నం,అంకుశాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.శంకర్,అవుషాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సల్మాన్,నాయకులు కె.వామన్ రెడ్డి,సిరాజ్, మల్లేష్ యాదవ్,జి.సుధాకర్,వేణు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరిన సిఐటీయు ప్రజా సంఘాల నాయకులు

## తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డికి సమ్మె నోటీస్ అందజేసిన మున్సిపల్ కార్మికులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 9)**

సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మెను జూలై 9 న కార్మికులు జయప్రదం చేయాలని ఈరోజు తాండూరు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షుడు నర్సింములు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కొరారు.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం,తెలంగాణ దుకాణాల మరియు స్థాపనల చట్టం 1988, సెక్షన్ 16,17 లను 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు.వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని లేనట్లయితే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని



హెచ్చరించారు.ఇంతో,అంతో కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ,ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని కొరారు.అలాగే అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,మున్సిపల్ వర్కర్స్ ని పర్మినెంట్ చేయాలని తాండూరు పట్టణంలో కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని,మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని,పని భారాన్ని తగ్గించాలని రేపు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు మల్కయ్య సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు రాములు,వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ప్రకాష్,ఏఐటియుసి నాయకులు అశోక్, రమేష్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





